ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 04-09-2025 సమయం 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. కామారెడ్డి జిల్లాలో ఇటీవల వర్షాల కు నష్టపోయిన ప్రాంతాలకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.
2. దేశంలో పరిశ్రమల బొగ్గు డిమాండ్లను తీర్చడానికి త్వరలో మినరల్ ట్రేడింగ్ ఎక్స్చేంజ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర బొగ్గు , గనుల మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించారు.
3. కాళేశ్వరం ప్రాజెక్టు లో జరిగిన అవినీతిని ప్రజా కోర్టులోనే బయటపెడతామని రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.
4. కేంద్ర ప్రభుత్వం నేషనల్ ఇన్ స్టిట్యూషన్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ – 2025ను విడుదల చేసింది. ఐఐటీ హైదరాబాద్ 12వ స్థానం దక్కించుకోగా.. నల్సార్ యూనివర్సిటీ 3 వ స్థానాన్ని కైవసం చేసుకుంది.

KAMAREDDY:

ఈరోజు కామారెడ్డి జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఇటీవలి వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు, నివాసితులకు ప్రభుత్వం సహాయాన్ని అందిస్తుందని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. జిల్లాలోని తాడ్వాయి మండలంలోని యెర్రపహాడ్‌కు హెలికాప్టర్‌లో చేరుకున్న ముఖ్యమంత్రి.. లింగంపల్లి కుర్దు వంతెన , బుడిగిడ గ్రామంలో దెబ్బతిన్న పంట పొలాలను కామారెడ్డి పట్టణంలోని కాలనీలు, రోడ్లను పరిశీలించారు. తరువాత కామారెడ్డి కలెక్టరేట్‌లో పంటలు , రోడ్లు, వంతెనలు, నీటిపారుదల ప్రాజెక్టులకు జరిగిన నష్టాన్ని ప్రదర్శించే ఫోటో ఎగ్జిబిషన్‌ను ఆయన సందర్శించారు. తాత్కాలిక మరమ్మతులపై ఆధారపడకుండా దెబ్బతిన్న వంతెనలను పునర్నిర్మించడానికి పూర్తి స్థాయి అంచనాలతో సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. రైతులతో మాట్లాడిన రేవంత్ రెడ్డి.. వరదల వల్ల పొలాల్లో మిగిలిపోయిన ఇసుక దిబ్బలను ప్రభుత్వం తొలగిస్తుందని, పంట నష్టాలను భర్తీ చేస్తుందని , రోడ్లు, నీటిపారుదల ప్రాజెక్టులను మరమ్మతు చేస్తుందని చెప్పారు. సాధారణ స్థితిని పునరుద్ధరించడానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. PTC

KISHAN:

దేశంలో పరిశ్రమలకు బొగ్గు డిమాండ్లను తీర్చడానికి త్వరలో మినరల్ ట్రేడింగ్ ఎక్స్ఛేంజ్ ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

ముంబైలో ఈరోజు జరిగిన బొగ్గు గనుల పరిశ్రమ వాటాదారులకు స్టార్ రేటింగ్ అవార్డు ప్రదానోత్సవంలో మాట్లాడుతూ కిషన్ రెడ్డి ... రాబోయే సంవత్సరాల్లో బొగ్గు డిమాండ్ మరింత పెరుగుతుందని అందువల్ల బొగ్గు తవ్వకంలో ప్రైవేట్ రంగ భాగస్వామ్యం 50శాతానికి పెరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి బొగ్గు రంగ వాటాదారులకు అవార్డులను ప్రదానం చేసి , బొగ్గు నియంత్రణ సంస్థ వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. సింగరేణి కాలరీస్ లిమిటెడ్ దాని నాలుగు బొగ్గు గను ల యూనిట్లు ఐదు నక్షత్రాల రేటింగ్‌ను పొందడంతో.. సింగరేణి కాలరీస్ చైర్మన్ బలరాం నాయక్ కు కేంద్ర మంత్రి సర్టిఫికేట్ అందజేశారు.

NSD

వాకిటి శ్రీహరి:

కాళేశ్వరం ప్రాజెక్టు లో జరిగిన అవినీతిని ప్రజా కోర్టులోనే బయటపెడతామని రాష్ట్ర క్రీడ లు శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన .. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను

తప్పుపట్టడం భారత రాష్ట్ర సమితి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. 38 వేల కోట్ల రూపాయల తో పూర్తయ్యే ప్రాజెక్టును లక్ష 47 వేల కోట్లతో నిర్మించారన్నారు.. కాళేశ్వరంలో జరిగిన అవినీతిని సిబిఐ విచారణ ద్వారా బయటకు తియ్యాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే.. బిజెపి పార్టీ తమ ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదన్నారు

Byte: మంత్రి వాకిటి శ్రీహరి

పీటీసీ , మహబూబ్ నగర్

మెడికల్ కాలేజీ:

విద్య, వైద్య రంగాలకు కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యం ఇస్తుందని రాష్ట్ర వైద్య , ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్ అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో 23 కోట్ల 75 లక్షల రూపాయల ఖర్చుతో 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ ను , 186 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించిన మెడికల్ కాలేజీ, హాస్టల్ భవనాలను మంత్రి ప్రారంభించారు. జిల్లా కేంద్ర ఆస్పత్రి ఆవరణలో 273 కోట్ల 4 లక్షల రూపాయల వ్యయంతో 500 పడకల సామర్థ్యం గల నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం , మెడికల్

కాలేజ్ విద్యార్థులతో కాలేజీ ఆడిటోరియంలో ముఖాముఖీ సమావేశం నిర్వహించారు .

SANGAREDDY. PTC

AMIT SHAH:

శనివారం హైదరాబాద్‌లో జరగనున్న 46వ గణేష్ నిమజ్జనంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాల్గొంటారని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి తెలిపింది. మధ్యాహ్నం మోజంజాహీ మార్కెట్ లో అమిత్ షా ప్రసంగిస్తారని.. ఆయనతో పాటు త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి , శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ , ఉత్తరాది మఠం పీఠాధిపతి, స్వామి బోధమయానంద పాల్గొంటారని సమితి తెలిపింది.

PN

EID MILAD UN NABI:

రేపు ముహమ్మద్ ప్రవక్త జన్మదినమైన మిలాద్-ఉన్-నబి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ శుభాకాంక్షలు తెలిపారు. కరుణ , సహనం, సామరస్యం సోదరభావం అనే ప్రవక్త బోధనలు మానవాళిని శాంతి , శ్రేయస్సు వైపు నడిపిస్తున్నాయని గవర్నర్ అన్నారు.

PN

దివ్యాంగులు

ములుగు  జిల్లాలోని ప్రత్యేక అవసరాల చిన్నారులకు ఉపకరణాల నిర్ధారణ శిబిరాన్ని జిల్లా సమగ్ర శిక్ష భారత కృత్రిమ అవయవాల తయారీ సంస్థ అలింకో ఆధ్వర్యంలో ఈరోజు   జిల్లా కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం భవిత కేంద్రంలో నిర్వహించారు.ఈ శిబిరానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న   దివ్యాంగ విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి పాల్గొన్నారు.     దివ్యాంగ విద్యార్థులకు       అధికారులు దివ్యాంగత్వ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సమగ్ర శిక్ష కో ఆర్డినేటర్ గొల్లపల్లి సాంబయ్య మాట్లాడుతూ .. దివ్యాంగత్వం 40 శాతం ఉన్న వారి వివరాలను నమోదు చేసుకుంటున్నామని చెప్పారు.            విద్యార్థుల అవసరాలకనుగుణంగా త్వరలోనే ఉపకరణాలను అందిస్తామని తెలిపారు.

PTC Mulugu Dist

**బండి సంజయ్:**

ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలకు తావివ్వకుండా ప్రశాంతంగా గణేశ్ నిమజ్జనోత్సవాలను జరుపుకోవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కోరారు.  కరీంనగర్ లో రేపు గణేశ్ నిమజ్జన ఉత్సవాల నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ మానకొండూరు చెరువును

సందర్శించారు. మాజీ మేయర్ సునీల్ రావు , రెవిన్యూ, పోలీసు అధికారులతో కలిసి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు.

పిటిసి, కరీంనగర్

FOOD SECURITY:

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో - హోటళ్ళు, మెస్‌లు, పలు మాంసం విక్రయ కేంద్రాలు, హాస్టళ్ల లో ఆహార భద్రతా కమిషనర్ తనిఖీలు నిర్వహించారు. పరిస్థితులను పరిశీలించిన తర్వాత కమిషనర్.. ఆహార కల్తీ పరీక్ష కోసం 18 నమూనాలను సేకరించి.. ఏడుగురికి నోటీసులు జారీ చేశారు . మూడు హోటళ్లలో గడువు ముగిసిన ఆహార పదార్థాలు, సింథటిక్ రంగుల ను గుర్తించారు. ప్రజలు కల్తీ ఆహారం పట్ల అప్రమత్తంగా ఉండాలని , ఏవైనా కల్తీ జరిగినట్లు గమనిస్తే.. telangana cfs@gmail.comకు, లేదా హెల్ప్ లైన్ నంబర్ 9100 10 57 95 కు కాల్ చే సి తెలపాలని కమిషనర్ ప్రజలను కోరారు.

PN

NIRF:

కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఈరోజు న్యూఢిల్లీలో నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ NIRF ఇండియా ర్యాంకింగ్స్ - 2025ను విడుదల చేశారు. మొత్తం కేటగిరీ ర్యాంకింగ్స్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ IIT మద్రాస్ - అగ్రస్థానంలో ఉండగా, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ బెంగళూరు, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బాంబే తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధర్మేంద్ర ప్రధాన్.. 2014-15లో ఉన్నత విద్యా రంగంలో 3.5 కోట్ల కంటే తక్కువ మంది విద్యార్థులు ఉన్నారని, ఇప్పుడు వారి సంఖ్య 4.5 కోట్లకు పెరిగిందని చెప్పారు. 2030 నాటికి ఈ సంఖ్యను రెట్టింపు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు.

సౌండ్ బైట్: ధర్మేంద్ర ప్రదాన్

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ IIT హైదరాబాద్ - 12వ స్థానాన్ని కైవసం చేసుకోగా, హైదరాబాద్‌లోని NALSAR యూనివర్సిటీ 'లా' విభాగంలో మూడవ స్థానాన్ని దక్కించుకుంది.

NSD